# శివ-శివ

## "అన్నపూర్ణమ్మగారెంత అదృష్టవంతురాలో!"

"పుణ్యస్త్రీ చావు చచ్చింది"

"పుణ్య లోకాలకు వెళుతుంది"

"తప్పకుండా వెళుతుంది! భర్త శివయ్యగారెంత బెంబేలెత్తిపోతున్నాడో చూడు!"

"ఆ మాతల్లిపోయి ఏడు రోజులయింది. అప్పట్నుంచీ నిత్యాన్నదానం చేయిస్తున్నాడు కొడుకు గణేశ్. శివయ్యబాబు సరేసరి. గుడ్ల నీరు కక్కుకుంటూ రాత్రింబవళ్లు ఆమె ఫోటో ముందు దిగులుపడుతున్నాడు."

గాడు గణేశ్ తల్లి పోయిందగ్గర్నుండీ వారువీరు, పిలిచిన వారు పిలువనివారని లేకుండా వచ్చిన వారందరకూ ఇంటి ఆవరణలో నిరతాన్నదానం చేయిస్తున్న గణేశ్ డస్సిపోయివున్నాడు.


అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పది బాబూ తల్లి మాటలు గుర్తుకొచ్చి అతనికి నూతనోత్సాహం పుట్టుకొస్తుండబట్టిగాని లేకపోతే ఎప్పుడో రేయింబవళ్లు సాగుతున్న అన్న సంతర్పణ ఆపు చేయించివుండేవాడు.

గేటు దగ్గరకులాగి గణేశ్ దగ్గరకు వచ్చాడు బహదూర్.

'సాబ్' సెల్యూట్ చేసి నిలబడ్డాడు బహదూర్.

"సాబ్— వాడు వారంరోజులనాడు మేమ్‌సాబ్ (అన్నపూర్ణమ్మ) వరండాలోకి వస్తే గేటు దగ్గర నిలబడి చూస్తూ వుండిపోయాడు. మేమ్‌సాబ్ 'ఎవరునువ్వు? ఏంకావాలి?"అని అడిగారు.

"వాడేం మాట్లాడలా!"



"శివయ్యగారికి పక్షవాతం అన్నారు?"

"పక్షవాతం వచ్చి ఏడేళ్లయింది. అందుకే ఆ మా తల్లి భర్త బతికి వుండగా పోవాలని మరీ మరీ అనుకునేది!"

"అయితే శివయ్యబాబు నడవలేడా?"

"ఉహూ! అన్నీ మంచంలోనే— మాట కూడా పోయింది.

"అన్నపూర్ణమ్మతల్లికేమిటి సుస్తీ?"

"ఏ జబ్బూలేదు! జిగ్రున వీది ఎరుగదు! వచ్చి పోయేరోజు కూడా భర్తకు స్నానం చేయించి అన్నం తినిపించి వాకిటిలోకి వచ్చి ఆపల్లె నుల్చున్నామె నుల్చున్నట్లు కిందపడి చనిపోయింది."

"కోరుకున్న పుణ్యస్త్రీ చావు వచ్చింది! పందిట్లో భోంచేసి మాట్లాడుకుంటున్నవాళ్లు గణేశ్‌ను చూచి మాటలు ఆపారు."

గణేశ్ తెరచివున్న గేటు దగ్గర ఘూర్కా ఎవరితోనో తగూపడటం చూచాడు.

"బహదూర్ ఏమిటా గడబిడ?" విసుగ్గా అడి

"ఏమిటి బహదూర? ఇన్నివేలమంది నిరాఘాటంగా భోంచేసి వెళుతుంటే అతన్ని ఆపుతున్నావెందుకు?" ఆవలిస్తూ అడిగాడు గణేశ్.

"సాబ్— వాడు బద్మాష్ దొంగ"

"ఎవరయితేనేం బహదూర్? అన్నం కోసం వచ్చాడు అందరితోపాటు తృప్తిగా తిని వెళ్లనీయ్"

"సాబ్ మీరిటురండి" వరండా పక్కనున్నగదిలోకి వెళుతూ పిలిచాడు బహదూర్.

"ఏమిటి?" బహదూర్ అసహనంగా చూస్తూ అన్నాడు గణేశ్.

"సాబ్ వాడు చోర్, చార్‌సౌబీస్— వాడు వారం రోజుల్నించీ దొంగ చూపులు చూస్తూనే గేటవతల నిలబడివున్నాడు.

"అదేమిటి? అన్నంతిని వెళ్లనీయకపోయావా?"

"మేం సాబ్‌కు వాడు దొంగవాడని అనుమానం వచ్చింది కాబోలు గేటు దగ్గరకు వచ్చారు".

"బస్! అంతే! మేం సాబ్ గేట్ దగ్గర మర్‌గయా!"

"బహదూర్ అమ్మ హార్టు ఎటాక్‌తో పోయారని డాక్టర్‌గారు చెప్పారు."

"సాబ్— ఒకొకళ్ల చూపులు మంచివి గాదు! వాణ్ని చూస్తూనే మేంసాబ్ మర్‌గయా!'

గణేశ్‌కు బహదూర్ మీద కోపం వచ్చింది. "నీకందరూ దొంగల్లాగే కనపడుతారు. గణేశ్ మాటలు పూర్తికాకుండానే.

అయ్యో అయ్యో శివయ్యబాబు కేమయింది.

"గణేశ్‌బాబూ గణేశ్‌బాబూ" గేటు దగ్గర


నుండి వినపడుతున్న మాటలు విని పరుగెత్తాడు గణేశ్.

ఎడం చేత్తో చక్రాల బండి తోసుకుంటూ శివయ్య ఎప్పుడు గేటు దగ్గరకు వెళ్లాడో ఏమో కాని మూర్ఛ తెరవచ్చినవాడిలా అతని ఎడమ చేయి కాలు కొట్టుకోసాగాయి.

''నాన్నా'' శివయ్య ఎడమ చేతిని పట్టుకుంటూ ఆదుర్దాగా అరిచాడు గణేశ్.

గణేశ్ బలమంతా ఉపయోగించి కూడా శివయ్య చేతి కదలికను ఆపలేకపోయాడు.

''నాన్నా'' దిగులుగా భయంగా పిలిచాడు గణేశ్.



''మాస్టారేంరా— డాక్టరుగార్ని పిలవండి'' అరిచారెవరో

అయిదు నిమిషాలలో వచ్చాడు డాక్టరు. డాక్టరు వచ్చే క్షణానికి ముందే శివయ్య ఎడమ చెయ్యికాలూ కొట్టుకోవడం ఆగింది!

'డాక్టరుగారూ నాన్నకేదో అయింది' దిగులుగా డాక్టరుతో అన్నాడు గణేశ్.

''శివయ్యను పరీక్షగా చూస్తున్న డాక్టరు మళ్లీ స్ట్రోక్ వచ్చినట్లుంది'' అన్నాడు.

''ఫరవాలేదంటారా?'' ఆదుర్దాగా అడిగాడు గణేశ్.

తల అడ్డంగా తిప్పుతూ ''ఐయాం సారీ గణేశ్ స్ట్రోక్ తీవ్రంగా వచ్చినట్లుంది. సెకండ్ స్ట్రోక్ ఈసారి బాడీలో లెఫ్ట్‌సైడ్ వచ్చింది''

''నాన్నా'' బిగ్గరగా అరచి శివయ్య వీల్‌ఛైర్ ముందు కుప్పగా కూలబడ్డాడు గణేశ్.

''బద్మాష్ చోర్ చార్‌సౌబీస్'' లాఠీతో బాదుతూ చింపిరి దుస్తుల్లోవున్న వృద్ధుడిని గేటవతలకు నెట్టివేస్తున్న బహదూర్ అరుపులు గణేశ్‌కు కర్ణకఠోరంగా వినపడుతున్నాయి.

గణేశ్ తల ఎత్తి అటుచూశాడు. బహదూర్ లాఠీదెబ్బకు బిచ్చగాడు స్పృహతప్పిపడిపోవడం కనపడి ''ఏయ్ ఏమిటి బహదూర్? ఆగు!'' అంటూ లేచి వెళ్లాడు.

బిచ్చగాడు చలనంలేకుండా పడివుండటం గమనించి ఎంతపని చేశావు బహదూర్ అని అంటూండగానే డాక్టర్‌గారు బిచ్చగాడిని పరీక్షించి 'ఫెయింటయ్యాడు. పల్స్ వీక్‌గా వుంది' అనడం వినపడింది.

''డాక్టర్ సాబ్— మీకు పుణ్యం వుంటుంది. అతడిని మీ నర్సింగ్‌హోంకు తీసుకువెళ్లి రివైవ్ చేయండి ప్రాధేయపడుతూ అడిగాడు గణేశ్.

డాక్టర్ సైగచేయగా బిచ్చగాడిని తీసుకువెళ్లి కారులో పడుకోబెట్టాడు బహదూర్.

మరుసటిరోజు రాత్రి ''గణేశ్ బాబూ డాక్టరుగారు మీతో మాట్లాడాలంటున్నారు'' అన్నాడు వంటమనిషి సొమ్మసిల్లి పడివున్న గణేశ్‌తో.

''ఎస్ గణేశ్ స్పీకింగ్''

''గణేశ్ నువ్వు వెంటనే నర్సింగ్‌హోంకు రావాలి''

ఏమయింది డాక్టరుగారూ! బిచ్చగాడు చనిపోయాడా?''

''లేదు! ఎంతో కష్టపడి రివైవ్ చేయగలిగాను. ఇప్పుడతను స్పృహలోనే ఉన్నాడు.''

''అలాగా దటీస్ గుడ్— థాంక్స్ డాక్టర్''

గణేశ్ నువ్వు వెంటనే హాస్పిటల్‌కు రావాలి''

''నేనా? ఇప్పుడా! ఎందుకు?''

''ఫోన్‌లో సమాధానం చెప్పలేను వెంటనే బయలుదేరిరా!''

''తప్పదంటారా?''

ఎస్.. మోస్ట్ ఎసెన్‌షియల్''

''సరే వస్తున్నా'' ఫోన్ పెట్టేసి బడలికగా వళ్లు విరుచుకున్నాడు గణేశ్.

డాక్టరుగారు రాత్రివేళ హడావిడిగా హాస్పిటల్‌కు రమ్మన్న కారణం ఏమిటో అంతుబట్టలేదతనికి.

*  ***  *

''గణేశ్'' కారు దిగిన గణేశ్‌కు ఎదురయ్యాడు డాక్టరు.

''ఈ సమయంలో పిలిచారెందుకు?'' అన్నట్లు ఆయనవంక చూసిన గణేశ్‌కు ఆయన పరీక్షగా తన ముఖంలోకి చూస్తున్నట్లనిపించింది.

''గణేశ్— అతని జేబులో ఈ ఫోటో వుంది అదృష్టవశాత్తూ ఈ ఫోటోను నర్సులెవరూ చూడలేదు.

నలిగి, అంచులు చినిగి, చెమటతో తడిసి డాగులుపడి రకరకాల రంగులతో వెలిసిపోయిన కార్డుసైజ్ ఫోటో యిస్తూ అన్నాడు డాక్టరు.

ఫోటోవంక చూచాడు గణేశ్. పూలహారాలు వేసుకున్న నూతన దంపతుల ఫోటో. అందులోని స్త్రీమూర్తి చిరపరిచితురాలైన అమ్మ అని చూసిన క్షణంలోనే గుర్తుపట్టగలిగేడు గణేశ్.

కాని అమ్మ పక్కన వున్న యువకుడు నాన్న కాదు మరి ఎవరు?

ఎవరో చిరపరిచితునిలావున్నాడు! ఎవరతను? ప్రగాడాంధకారంలో మెరపు మెరసినట్లు ఆ ఫోటోలో వుంది నేనే అన్న ఆలోచన వచ్చిందతనికి.

''నేనా?'' కాని అన్ని సంవత్సరాల క్రితం అమ్మ చిన్నప్పుడు నేనెక్కడ వున్నాను? అయినా ఈ ఫోటో యితని దగ్గరికెలా వచ్చింది? అనుకుంటూ ముందుకు నడిచాడు గణేశ్.

అతని మనసులో రేఖామాత్రంగా పొడుసూపుతున్న అనుమానాన్ని బలవంతాన అణచుకోసాగాడు.

గణేశ్‌కు మంచంమీద వున్న వృద్ధుడి రూపంలో మార్పు కనబడింది.

గడ్డం మీసం లేని అతని ముఖం పెచ్చులు తీసిన కొబ్బరికాయలా కన్పడింది.

ఆరిపోబోతున్న జోడుదీపాలు ఒక్కసారిగా వెలిగినట్లు వృద్ధుని కళ్లురెండూ జ్యోతుల్లా మెరవసాగాయి.

'బాబూ రా కూర్చో' హీనస్వరంతో ఆహ్వానించా

కె. రవీంద్రబాబు

డు వృద్ధుడు.

మంచం దిశగా నడచి దగ్గర్లోవున్న కుర్చీలో కూర్చున్నాడు గణేశ్.

'డాక్టరుగారూ నేను బాబుతో మాట్లాడాలి' ఆయాసపడుతూ అన్నాడు వృద్ధుడు.

'చాలా నీరసంగా వున్నావు. ఇప్పుడు మాట్లాడటం మంచిది కాదేమో?'

రెండు చేతులూ జోడించి డాక్టరుబాబూ మీరు నా కోర్కె మన్నించాలి. దీనాతిదీనంగా ప్రాధేయపడుతూ అడిగాడు వృద్ధుడు.

డాక్టరుగారు క్షణం తటపటాయించాడు. తర్వాత ఏమనుకున్నాడో ఏమో సరే ఎక్కువసేపు మాట్లాడకు మాట్లాడితే నీకే నష్టం అంటూ బయటకు వెళ్లిపోయాడు.

"నీ పేరేమిటి బాబూ?"

"గణేశ్— ఎవరు నువ్వు?" విసుగు, కుతూహలం, కొద్దిగా కోపం మిళితమైనాయి గణేశ్ గొంతులో.

"గణేశ్ నేను నీ తండ్రిని బాబూ! హీనస్వరంతో పలికిన అతని పలుకులు కర్ణకఠోరంగా వినబడ్డాయి గణేశ్‌కు.

"అబద్ధం నేను నమ్మను!" బిగ్గరగా అరిచాడు గణేశ్.

"నిజం బాబూ నిప్పునైనా కప్పి పెట్టవచ్చునేమో కాని నిజాన్ని దాచిపెట్టలేరు గణేశ్" నిదానంగా అన్నా అతని పలుకులు గణేశ్‌ను శూలాల్లా తాకాయి.

వృద్ధుడు చొక్కాజేబులో వెతుక్కోవడం చూచి "ఈ ఫోటో నీకెక్కడిది?" అంటూ ఫోటో చూపాడు గణేశ్.

ఫోటో నీ దగ్గరుందా! సరే ఈ ఫోటో నీకెక్కడిదని అడిగావు బాబూ! ఆ ఫోటో నా సర్వస్వం బాబూ! పాతిక సంవత్సరాలుగా జైలులోనూ జైలు బయట ఆరిపోబోయే దీపంలా కొట్టుమిట్టాడుతున్న ఈ ప్రాణాన్ని ఈ ఫోటో నిలబెట్టింది. బాబూ ఫోటోలో అన్నపూర్ణను చూడగానే మనసులో ఆశ మెదిలేది బాబూ! ఎప్పటికైనా నా అన్నపూర్ణను చూడాలనే తపనతోనే ఈ బక్కప్రాణాన్ని నిలబెట్టుకుంటూ వచ్చాను"

"అబద్ధం— అంతా అబద్ధం ఇందులో ఏదో మోసం వుంది. నేను నమ్మను" అప్రయత్నంగా అరిచాడు గణేశ్.

గణేశ్ అదుగో గోడకు తగిలించిన అద్దం ముందు నిలబడు. ఆ ఫోటో ఎదురుగా వుంచుకో. ఫోటోలోవున్న నా రూపానికి యిప్పటి నీ రూపానికి ఏ మాత్రం తేడాలేదని నీకే తెలుస్తుంది."

నో నో నువ్వు మా నాన్నవి కాదు కాగూడదు!" ఆవేశంగా అరిచాడు గణేశ్.

ఆవేశపడకు గణేశ్ పెద్దగా అరిస్తే నీ మాటలు డాక్టరుగారికీ నర్సులకీ వినపడుతాయి.

గణేశ్ తనను తాను సంబాళించుకుంటూ అతని వంక ఆశ్చర్యంగా చూడసాగాడు.

ఇన్నాళ్లు నువ్వు శివయ్యే నీ తండ్రి అనుకున్నావు! అవునా?"

తలూపాడు గణేశ్.

"శివయ్య దొంగ, ఖూనీకోరు".

గణేశ్‌కు కాదు అనాలనిపించినా ఎందుకో మాట గొంతు పెగిలి రాలేదు.

కాని ఆ విషయం కటకటాల వెనుకకు వెళ్లాకగాని నాకు తెలియలేదు. అప్పటివరకు అతనికంటే మంచి స్నేహితుడు నాకు లేడనుకున్నాను."

ఆశ్చర్యంగా చూస్తున్న గణేశ్‌కు చెప్పుకుపోసాగాడు.

చిన్నప్పట్నుంచీ శివయ్య నేను ప్రాణస్నేహితులం. మీ అమ్మను నేను పెళ్లి చేసుకున్నప్పుడు పెళ్లిపెత్తనం అంతా వాడే చేశాడు.

అన్నపూర్ణకి తల్లీ, తండ్రీ లేరు. పెదతండ్రికి పిల్లలు లేరు. స్థితిమంతుడు అవడంతో ఆయనే పెంచి పెద్దచేశాడు.

మీ అమ్మని నేను పెళ్లి చేసుకోవడం ఆయనకు ఇష్టంలేదు.

ఇప్పుడు కాదంటున్నాడుగాని పెళ్లి చేసుకుని మీరద్దరూ పసుపు బట్టలతో వెళ్లి ఆయనకు దణ్ణం పెడితే కాదు పొమ్మని అనడనే నా నమ్మకం అన్నాడు శివయ్య.

శివయ్య ప్రోద్బలంతోనే నేను అన్నపూర్ణను గుళ్లో పెళ్లి చేసుకున్నాను. అతను చెప్పినట్లే చేశాము. అన్నపూర్ణ పెదనాన్న ముందు ముభావంగా వున్నా తర్వాత మమ్మల్ని బాగానే ఆదరించాడు.

మూడు నెలలు గడిచాయి. మేనమామకు ఆరోగ్యం బాగాలేదని చూడటానికి వెళ్లింది అన్నపూర్ణ.

కేకలు వినపడితే లోపలకు వెళ్లాను. అన్నపూర్ణ పెదనాన్న రక్తపు మడుగులో గిల గిల కొట్టుకుంటున్నాడు. పిడిబాకు ఛాతీలో దిగబడివుంది.

'మామయ్యా' అంటూ దగ్గరకు వెళ్లాను.

ఆస్తికోసం ఇంతపని చేయిస్తావా? ద్రోహి అని అరిచాడు.

మామయ్యా ఏమిటి నువ్వనేది? అంటున్న నా వంక కోపంగా చూడసాగాడాయన.

ఆ క్షణానే పోలీసులు వచ్చారు.

"ఇన్స్‌పెక్టర్‌గారూ ఇతనే నన్ను చంపడానికి ప్రయత్నించింది అంటూ కుప్పకూలిపోయాడు.

ఆయన్ను హాస్పిటల్‌కు, నన్ను పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. హాస్పిటల్‌కు వెళ్లేదారిలోనే ఆయన మరణించాడు.


చచ్చి గీపెట్టినా నా మాటనెవరూ నమ్మలేదు!

మూడు నెలలోనే కేసు విచారించి నాకు యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.

దీనంగా విలపిస్తున్న అన్నపూర్ణ రూపమే నాకు ఆఖరు సారిగా పోలీసులు నన్ను తీసుకువెళుతున్నప్పుడు భయంతో, బాధతో, అవమానంతో దీనంగా రోదించిన నా అన్నపూర్ణ రూపం ఇచ్చిన స్ఫూర్తితో జైలులో కాలం వెళ్ళబుచ్చాను. వివాహ సమయంలో అన్నపూర్ణ నేను కలిసి తీయించుకున్న ఫోటో నా దుస్తులతో పాటు జైలు వార్డెన్ దగ్గరే ఉండిపోయింది.

పన్నెండేళ్ల తర్వాత జైలునుంచి విడుదల అయ్యాక ఎంతో ఆశతో అన్నపూర్ణ పెదనాన్నగారింటికి వెళ్లాను. అక్కడ పెంకుటింటికి బదులు పెద్ద షాపింగ్ కాంప్లెక్స్ కనపడింది.

ఎవరినడిగినా అన్నపూర్ణ జాడ తెలియదన్నారు.




పిలవకపోయినా

'ఎప్పుడు సినిమాకు రమ్మన్నా రానంటావు. నేను రమ్మంటే ఏ అమ్మాయి అయినా వస్తుంది తెలుసా?.

'నేను పిలవకపోయినా పదిమంది కుర్రాళ్ళు నా వెంటబడి వస్తారు ఆసంగతి తెలుసుకోండి ముందు'

పి.రాము, గుంటూరు



పెదనాన్న ఆస్తులు సర్వం అమ్ముకుని వెళ్లిపోయింది అన్నపూర్ణ. శివయ్య ఆచూకీ తెలియరాలేదు.

అప్పట్నించీ ఆమె కోసం ఆంధ్రదేశమంతా తిరుగుతూ వున్నాను వివాహ సమయంలో తీసిన ఫోటో జేబులో వుంచుకుని.

అన్నపూర్ణ హంతకుని భార్యగా ముద్రవేయించుకుని వూళ్లో వుండలేక ఆస్తులను తెగనమ్మి వెళ్లిపోయిందనుకున్నాను.

"ఎక్కడుందో? ఏం కష్టాలు పడుతుందో? నా కోసం ఎంతగా ఏడుస్తుందో? అనుకుంటూ ఒక్కో వూరూగాలించి చూచాను.

చివరకు పది రోజుల క్రితం అన్నపూర్ణ కనపడింది.

నన్ను చూడగానే ఆప్యాయంగా ఎదురొచ్చి సాదరంగా ఆహ్వానిస్తుందని పాతికేళ్లుగా కలలు కన్నాను. కాని ఆమెను చూచిన క్షణంలో నాకు తీవ్ర ఆశాభంగమే కల్గింది.

ఎవరు నువ్వు? ఏం కావాలి? అంటూ దగ్గరకొచ్చిన ఆమె నన్ను చూస్తూనే కుప్పగూలి మరణించింది.

లోపలకు రావాలని ఎంత ప్రయత్నించినా ఘూర్కా రానివ్వలేదు. వారం రోజులు వీధిలోనే తచ్చాడుతూ కాలం గడిపాను!

శివయ్య చక్రాల కుర్చీలో గేటు దగ్గరకు వచ్చాడు.

అతన్ని చూడగానే నాకు అతను చేసిన ద్రోహం మోసం అవగతమయింది.

ముందుకు దూకి గొంతుపిసికి చంపుదామనుకున్నాను! కాని నాకు శ్రమ తప్పించాడు శివయ్య! దీర్ఘంగా నిట్టూర్చాడు వృద్ధుడు.

నీకేం కావాలి? నిస్తేజంగా అడిగాడు గణేశ్. తీవ్రమైన ఆశాభంగం అశనిపాతంలా తగిలిన మనిషి పలుకులా హీనస్వరంలో వుందతని గొంతు.

సమాధానంగా పక పకా నవ్వాడు వృద్ధుడు.

తలదించుకుని "ఎంత డబ్బు కావాలి?" అని అడిగాడు గణేశ్.

గణేశ్ ఆకలితో నకనకలాడేవాడికి బంగారం ముద్దలు ఏం ఉపయోగపడతాయి?"

నేను నీ కన్నతండ్రిని! శివయ్య కుట్రవల్ల నీకు దూరమయ్యాను. అదృష్టవశాత్తు చరమదశలో నిన్ను చూడగలిగేను.


బడలి వడలిన ఈ ముసలి ప్రాణానికి ఏం కావాలి?

ఒక్కసారిగా ఆప్యాయంగా నాన్నా అని నోరారా పిలువు చాలు నా జన్మ తరిస్తుంది.

నో! నో!" విపరీతంగా వూగిపోతూ అరిచాడు గణేశ్.

బాబూ గణేశ్. నన్ను నాన్నా అని పిలవకపోతే పోయావు. నీ ఇంట్లో ఓ మూలపడివుండనీయ్. ఓపిక వున్నంతవరకూ చాకిరీ చేస్తాను. జీవితం ఆఖరి దశకు చేరుకుంది. దూరంగా వుండి అయినా నిన్ను చూసుకుంటూ మనసులో తృప్తిపడతాను.

గణేశ్ మాట్లాడకుండా బుసలు పెట్టసాగాడు.




మేనేజర్ : (కోపంగా) ఏమయ్యా సుబ్బారావు నీకసలు బుద్ధుందా? రోజూ ఏమిటయ్య ఈ లేటు?

సుబ్బారావు: సారీ సార్! ఇంట్లో వంటచేసివచ్చేటప్పటికీ లేటయ్యిందండి.

మేనేజర్ ఆమాటలకు కోపంగా ఆమాటకొస్తే ప్రపంచంలో నువ్వొక్కడివేనయ్యా వంటచేసేది. మేమంతా ఇళ్ళల్లో వంటచేసి రావట్లే అని నాలుక్కొరుచుకున్నాడు

బాబూ నేనంటే నీకు కోపం, అసహ్యం వున్నట్టు అర్థం అవుతుంది.

కాని ఏం చేయను? నిన్ను చూచిన క్షణంనుండి మమతానుబంధం నా మనసును పెనవేసి వుక్కిరిబిక్కిరి చేస్తున్నది!

విశాలమైన నీ యింటి ఆవరణ మారుమూలనున్న పాకాలో తల దాచుకోనీయ్.

నీ కళ్ల బడకుండా జాగ్రత్తపడతాను. నువ్వు భవంతిలోకి వచ్చేప్పుడు పోయేప్పుడు కళ్లారా చూచుకుని మనసులో ఎగసిపడే అనురాగ జ్వాలను అణచుకుంటాను."

వద్దు అలా జరగడానికి వీల్లేదు! నువ్వు ఇంట్లో వుంటే విషయం ఇవాళ కాకపోతే రేపయినా నలుగురికీ తెలుస్తుంది.

సంఘంలో నా పరువేం కావాలి? గణేశ్ తండ్రి. ఖూనీకోరని అందరూ చెప్పుకుంటుంటే నేనెలా తల ఎత్తుకు తిరిగేది.

బాబూ గణేశ్ నా కథ అంతా విన్నాక కూడా నీకు నా మీద జాలి వేయడంలేదా?"

చూడు నీలాంటి ముసలాళ్లు వుండటానికి ఆశ్రమాలుంటాయి. ఏ కాశీలోనో, రామేశ్వరంలోనో ఆశ్రమంలో చేరు. నెలకి వందో రెండొందలో మనీ ఆర్డర్ చేస్తాను" పిడికిళ్లు బిగిస్తూ అన్నాడు గణేశ్.

"గణేశ్" గది కప్పెరిగిపోయేలా అరిచాడు వృద్ధుడు.

దూరంగా కారిడార్‌లో వున్న నర్సు పరుగెత్తుకుని గదివైపుగా వస్తున్న సమయంలో పవర్‌కట్ వలన హాస్పిటల్ గాఢాంధకారంలో మునిగిపోయింది.

నర్సు వెనకకు వెళ్లి కొవ్వొత్తి వెలిగించి తీసుకు వచ్చేసరికి రెండునిమిషాలు పట్టింది.

మంచం మీదవుండాల్సిన వృద్ధుడు గది పక్క బాల్కనీ రెయిలింగ్ మీదుగా వంగి చూస్తూ కనపడ్డాడు నర్సుకు.

"గణేశ్ బాబేడీ?" ఆదుర్దాగా అడుగుతూ బాల్కనీ రెయిలింగ్ మీదుగా చూచిన నర్సుకు కింద రోడ్డు మీద మసకగా ఏదో ఆకారం కనపడింది.

ఆ క్షణంలోనే పవర్ సప్లయి రెస్టోరయి రక్తం మడుగులో చచ్చిపడివున్న గణేశ్ దేహం స్పష్టంగా కనపడింది.

అమ్మో హత్య హత్య అరుస్తూ బయటకు పరుగెత్తుకు వెళ్లింది నర్సు.

పోలీసులతోపాటు ఘూర్కా బహదూర్, వంటతను హాస్పిటల్‌కు వచ్చారు.

నాలుగో అంతస్తులోవున్న గదిలో అడుగుపెట్టగానే ఇదుగో ఇతనే వారం రోజులుగా ఇంటి చుట్టూ తిరుగుతూ దొంగ చూపులు చూస్తున్నాడు ముసలతన్ని చూపుతూ అరిచాడు ఘూర్కా.

చక చకా ముందుకురికి ముసలతని చేతులకు సంకెళ్లు వేశాడు కానిస్టేబుల్.

పొరపాటు చేశాను. గణేశ్ ఇంతపని చేస్తాడనుకోలేదు. లేకపోతే అతనికి జరిగిన విషయం చెప్పేవాడిని కాదు" ముసలతను గొణుక్కోవడం ఎవరూ పట్టించుకోలేదు!

